# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# జాతీయ వార్తలు

తేదీ: 15-07-2026 సమయం : రాత్రి 8గం. 30ని.లు

## ముఖ్యాంశాలు

❖ ఆయుర్వేదం, యోగా ప్రపంచ స్థాయిలో ఆదరణ పొందుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

❖ భారత్ - బ్రిటన్ దేశాల మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఇరు పక్షాలకు ఎంతో కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

❖ దేశంలో సెమీకండక్టర్ వ్యవస్థను బలోపేతం చేయడానికి లక్షా 27 వేల 500 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపుతో సెమికాన్ 2.0 పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

❖ పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో జరిగే చర్చలు సుపరిపాలనకు దోహదపడతాయని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఆయుర్వేదం, యోగా ప్రపంచ స్థాయిలో ఆదరణ పొందుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన `సౌశ్రుతం 2026` ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంతర్జాతీయ సహకారంతో ఆయుర్వేద శస్త్రచికిత్స రంగం మరింత బలోపేతం అవుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయుర్వేద శస్త్రచికిత్స ప్రాచీన సంప్రదాయాన్ని శాస్త్రీయ ప్రమాణాలతో కొనసాగించే ప్రయత్నాల పట్ల రాష్ట్రపతి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రామాణీకరణతో ఆయుర్వేద ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేస్తోందని ద్రౌపది ముర్ము వెల్లడిస్తూ...

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = =

భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో ఈరోజు నుండి అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (CETA) కీలకమైన ఘట్టమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. CETA ఒప్పందం.. భారతదేశంలోని రైతులు, పారిశ్రామికవేత్తలు, MSMEలకు ఊతమిస్తుందని అలాగే అనేక కీలక రంగాలకు బ్రిటన్ మార్కెట్‌లోకి మరింత ఎక్కువగా ప్రవేశం కల్పిస్తుందని ప్రధానమంత్రి తెలిపారు. ఇది నైపుణ్యం కలిగిన భారతీయ ప్రతిభావంతులకు అవకాశాలను పెంచుతుందన్నారు. సాంకేతికత, వృత్తిపరమైన సేవలు ఆవిష్కరణలలో సహకారాన్ని మరింతగా పెంపొందిస్తుందని నరేంద్రమోదీ అన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కింద భారతదేశం నుండి బ్రిటన్ కి 14 కోట్ల రూపాయల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ ఒప్పందం 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దోహదపడుతుందన్నారు. అతి పెద్ద వాణిజ్య ఒప్పందాల్లో ఒకటిగా ఉన్న ఈ ఒప్పందం ఇరుపక్షాలకు మార్కెట్ ప్రవేశంలో కొత్త అవకాశాలను ఆవిష్కరిస్తుందని చెప్పారు. దేశీయ వస్తు వాణిజ్యానికి మాత్రమే కాకుండా రాబోయే రోజుల్లో సేవల రంగానికి కూడా ఊతమిస్తుందని తెలిపారు. భారతదేశంలో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామెరాన్ మాట్లాడుతూ... ఇరుపక్షాలకు ఇది గొప్ప ఒప్పందమని ప్రశంసించారు. దీనిపై అపెరల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (AEPC) చైర్మన్ డాక్టర్ ఎ. శక్తివేల్ మాట్లాడుతూ... ఈ ఒప్పందం కారణంగా ఒకటిన్నర సంవత్సరాలలో దేశీయ ఎగుమతులు రెట్టింపు అవుతాయని చెప్పారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఉత్తర ప్రదేశ్‌లో -19వ నెంబర్ జాతీయ రహదారి వారణాసి రింగ్ రోడ్ మధ్య 46 కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్న 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించడానికి కేంద్ర మంత్రివర్గం ఈరోజు ఆమోదం తెలిపింది. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ న్యూఢిల్లీలో పాత్రికేయులతో మాట్లాడుతూ... ఇది పట్టణ రవాణాను మెరుగుపరుస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం మూలధన వ్యయం 14 వేల 400 కోట్ల రూపాయలకు పైగా ఉందని చెప్పారు.

(వాయిస్ 22 సెకన్లు)

అదే విధంగా దేశంలోని సెమీకండక్టర్ డిజైన్ తయారీ వ్యవస్థను బలోపేతం చేయడానికి లక్షా 27 వేల 500 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపుతో సెమికాన్ 2.0 పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. సెమికాన్ 1.0 సాధించిన ప్రగతిని కొనసాగిస్తూ... ప్రపంచ సెమీకండక్టర్ పటంలో భారతదేశాన్ని నిలబెట్టాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ పథకం మరింత ముందుకు తీసుకెళ్తుందని అశ్వినీ వైష్ణవ్ వివరిస్తూ...

(వాయిస్ 23 సెకన్లు)

ఇదిలా ఉండగా 62 వేల 500 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపుతో మొబైల్ ఫోన్ తయారీ పథకాన్ని కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ పథకాన్ని రాబోయే 5 సంవత్సరాల పాటు అమలు చేస్తామని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = =

పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలలో జరిగే చర్చలు పరిపాలనను మెరుగుపరచడానికి దోహదపడతాయని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. రాజస్థాన్ శాసనసభ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జైపూర్‌లో ఈరోజు

నిర్వహించిన 'విధాయి గౌరవ్ యాత్ర' ప్రారంభ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ... ప్రజలు బాధ్యతాయుతమైన, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలనను కోరుకుంటారని చెప్పారు. సుపరిపాలనను అందించడంలో చట్ట సభలు కీలక పాత్ర పోషిస్తాయనితెలిపారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం ముందుంచేందుకు చట్టసభలు వేదికలుగా పని చేస్తాయన్నారు. ఈ సమావేశంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ కూడా పాల్గొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

నైపుణ్య శిక్షణను కేవలం ఉపాధి పొందే సాధనంగా కాకుండా జీవిత కాల అభ్యాసంలో ఒక అంతర్భాగంగా చూడాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శాఖ మంత్రి జయంత్ చౌదరి పేర్కొన్నారు. న్యూఢిల్లీలో ఈ రోజు జరిగిన ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం-2026 వేడుకలు - స్కిల్ ఇండియా మిషన్ 11వ వార్షికోత్సవంలో ఆయన ప్రసంగిస్తూ... భారతదేశాన్ని ప్రపంచ నైపుణ్య రాజధానిగా మార్చాలంటే నైపుణ్య శిక్షణా వ్యవస్థను నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలా ఉండగా వెల్డింగ్, ఎలక్ట్రీషియన్, ఆటోమోటివ్ మెకానిక్స్ వంటి సాంప్రదాయేతర వృత్తులలో మహిళల భాగస్వామ్యం తక్కువగా ఉండటంపై  కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలులో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా మంత్రిత్వ శాఖ కొత్తగా ఏర్పాటు చేసిన జెండర్ మెయిన్‌స్ట్రీమింగ్ కమిటీ పని చేస్తుందని జయంత్ చౌదరి వెల్లడించారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

బెల్జియంలోని బ్రస్సెల్స్‌లో యూరోపియన్ యూనియన్ స్టార్టప్‌లు, పరిశోధన ఆవిష్కరణల కమిషనర్ ఎకటెరినా జహారియేవాతో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో.. స్వచ్ఛ హరిత ఇంధన సాంకేతికతల్లో పరిశోధన అవకాశాలపై చర్చించినట్లు జైశంకర్ సామాజిక మాధ్యమం పోస్టులో తెలిపారు. ఇదిలా ఉండగా బెల్జియంలో తన రెండు రోజుల అధికారిక పర్యటన సందర్భంగా.. కేంద్రమంత్రి బ్రస్సెల్స్‌లో బెల్జియం ఉపప్రధాని, విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రివోట్‌తో కలిసి తొలి భారత్-బెల్జియం వ్యూహాత్మక చర్చలకు సహ-అధ్యక్షత వహిస్తారు. ఈ చర్చల్లో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించడం భారత్-ఈయూ సహకారాన్ని వేగవంతం చేయడంపైన ప్రధానంగా దృష్టి సారించినట్లుగా చెప్పారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

ఒడిశాలో భారీ నుండి అతి భారీ వర్షాలు.. అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు రానున్న 24 గంటలలో  కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎమ్‌డి) పేర్కొంటూ.. రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈశాన్య భారతదేశం, బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా రేపు  భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూ కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నట్లు ఐఎండి శాస్త్రవేత్త ఎ. ధర్మరాజు వెల్లడిస్తూ...

(వాయిస్ 22 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = =

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు స్వల్ప లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 77 వేల 054 పాయింట్ల వద్ద ప్రారంభమై.. చివరికి 131 పాయింట్ల లాభంతో 77 వేల 185 వద్ద ముగిసింది. నిఫ్టీ 26 పాయింట్లు లాభపడి 24 వేల 078 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 96 రూపాయల 29 పైసలుగా ఉంది.

= = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = =